
# పరిష్కారం

-సుమన



''హలో మేడమ్! ఏ లోకంలో వున్నారు?''

అప్పటికి గంట నుండి బియ్యం ఏరాలని చేట పెట్టుకుని కూర్చుందేగానీ స్థాణువులా దీర్ఘాలోచనలో వున్న సరిత తలెత్తి చూసింది. ఎదురుగా కూర్చుంటూ అడిగాను.

''నిజం చెప్పండి. కొద్దిరోజులుగా ఏదో తీవ్ర సమస్యతో బాధపడుతున్నట్టున్నారు. అయినా సరితగారూ! కష్ట సుఖాలలో ఆదుకోవడానికేగా ఇరుగుపొరుగు అనే వాళ్లు. అదేదో నాకు కూడా చెప్పని సమస్యా?''

సరిత తల పైకెత్తి ఇంకా ఏదో ఆలోచిస్తూనే సూటిగా రెండు క్షణాలు చూసి తరుముకొస్తున్న కన్నీళ్లు ఆపుకుంటూ తేలికగా నవ్వేస్తూ-

''మాస్టారూ! మీరు చాలా అమాయకులు, మంచివారు, బుద్ధిమంతులు. వెరసి వట్టి మొద్దబ్బాయి. మరి మీరు నా కష్టం పంచుకోగలరా?'' అంటూ లేచి వెళ్లిపోతూ వెనక్కి తిరిగి కళ్ల నిండుగా ఒక్కసారి నన్ను క్రింద నుండి పైదాకా చూసి చూసి-

''ఒకవేళ నా కష్టం మీరు తీర్చగలరనిపిస్తే నేనే వచ్చి అడుగుతా. సరేనా'' అదోలా నవ్వి వెళ్లిపోయింది.


ఇప్పుడింక ఆలోచించడం నావంతయింది.

ఎప్పుడూ గలగలా నవ్వుతూ ఉల్లాసంగా, చలాకీగా అందరితో కలుపుగోలుగా వుండే సరిత నాతో మరింత చనువుగా వుండేది. సెలయేరు గలగలకి అంతం వుండదు. కానీ వసపిట్టలాంటి సరిత కొద్దిరోజులుగా ఎందుకిలా మూగబోయింది? ఏమో! నాకైతే కాలం స్తంభించనట్టు, మా స్నేహం ఘనీభవించినట్టు ఆమె మౌనం బాధాకరంగా వుంది.

పెద్దపెద్ద కళ్లు, వెన్నెల కురుస్తున్నట్టు ఎప్పుడూ నవ్వుతూ వుండే గుండ్రని ముఖం, పనస తొనల్లాంటి పెదవులు, నునుపైన భుజాలు, ఘనమైన స్తనసంపద, సన్నని నడుము, భారమైన పిరుదులు, కుచ్చిళ్లు కుదురుగా తీర్చి నిండుగా చీర సింగారించి నిలబడితే ఆడతనానికే అందమైన భాష్యం చెప్పగల అవయువ సౌష్టవం ఆమెది. ఆమె పేరు సరిత. పరవళ్లు తొక్కే ఇరవై ఏళ్ల వయసు. నా గదికి ఎదురు వాటాలో వాళ్లు రెండు మూడేళ్లుగా కాపురం వుంటున్న కొత్త జంట.

నేనైతే కొత్తగా ఉద్యోగంలో చేరి ఇంకా పెళ్లి పెటాకులు లేక అద్దె గదిలో మగ్గుతున్న ఒంటరి బ్రహ్మచారిని. స్వభావరీత్యా నలుగురితో కలవలేని పిరికిగొడ్డుని. ఆడవాళ్లతో మాట్లాడాలంటే అసలే భయం. అలాంటి నన్ను ఈ మూడేళ్లలో ఆమె కలుపుగోలుతనం చాలా ఆకర్షించింది. గంటల తరబడి నేను ...ంచడం, ఆమె నవ్వుతూ 'మాస్టారూ' అంటూ చిలిపిగా ఆట పట్టించడం నిత్య...ంగా, మధురమైన స్నేహానుభూతిని అందించింది. ఆమె అందం అనుక్షణం ...శుణ్ణి చేస్తూ వుండేది. ఆమెను భార్యగా పొందగలిగితే ఎంత అదృష్టమో ...చేది. కనీసం ఒక్కసారి ఆమె సౌందర్యాన్ని నా బాహువుల్లో బంధించగ ఆలోచన వేధిస్తూ వుండేది. ఆమె కూడా చాలా చనువుగా నేనంటే ప్రత్యేక అభిమానం చూపిస్తూ వుండేది. మా మధ్యన వున్నది బహుశా మానసిక వ్యభిచారం కావచ్చు. కానీ అది ప్రకృతిలో ఒక భాగం. నన్ను అదుపు చేస్తున్నది ఒకే ఒక్క అడ్డుకట్ట. అది ఆమె వివాహిత అనే విచక్షణ, సంస్కారం.

ఇప్పుడు వారంరోజులుగా ఆమె మౌనం నన్ను మరింత బాధిస్తోంది. రెండురో



## అడల్ట్స్ ఓన్లీ!

జులు మాట్లాడలేదు.

మూడవరోజు ''ఏమండీ! పంచదార వుంటే ఇస్తారా?'' అంటూ నా గదిలోకి వచ్చింది సరిత.


''మీరు ఏది అడిగితే కాదనగలను? తీసుకోండి''

ఆరోజు ఆమె మరింత అందంగా కనిపించింది. అటువైపు తిరిగి అలమారలో చక్కెర తీసుకుంటోంది. నిండుగా మల్లెపూలు, తెల్లచీర, నున్నని భుజాలపై వదులుగా వాలుజడ, సన్నని నడుము, బ్లౌజ్‌కి పిరుదులకి మధ్య అందమైన వంపు తిరిగి అయస్కాంతంలా ఆకర్షిస్తుంటే ఘోటక బ్రహ్మచర్యం బీటలు వారిపోతోంది. ఆమె దూరమైపోతోందన్న ఉక్రోషం. నెమ్మదిగా లేచి ఆమె రెండు భుజాలు నిమురుతూ వెనుక నుండి బాహువులలో బంధించాను. రెండు చెంపల నడుమ నలుగుతున్న మెత్తని కురులు మత్తెక్కిస్తుంటే కళ్లు మూతలు పడుతున్నాయి. ఆమె స్పర్శలో ఏదో అనిర్వచనీయమైన అనుభూతి. గుండెల నుండి నాభి వరకు ఏదో కరెంటు పాకినట్టు ఒళ్లు పులకించి ఎక్కడో వయసు వత్తిడికి గురి అయిన ఉక్రోషం వరదలా తోసుకొస్తూ తీయని అనుభవం. బహుశా ఆమె కూడా కాదనలేని మాధుర్యానికి లొంగిపోతున్నట్లు కొద్ది క్షణాలు కరిగి ఒదిగి ఒక్కసారిగా వెనుకకు తిరిగింది. తన్మయంగా పెదవులు అందుకోబోతేంటే–

''కష్టసుఖాలు ఇలాగా పంచుకోవడం? తప్పు కాదూ. ప్లీజ్ వదలండి'' అనునయంగా విదిలించుకుని వెళ్లిపోతూ మరొక్కసారి వెనుదిరిగి అదోలా తియ్యగా నవ్వి పరుగెత్తింది. ఆ చూపులో కోరిక, ఆ బుగ్గల కెంపులు ఏవో కొత్త అర్థాన్ని అందించాయి. అది పత్రిక లేని ఆహ్వానం. స్త్రీ కళ్లల్లో మధురమైన భావాలు ఇన్ని వుంటాయా? అన్పించింది.

అది మొదలు వీలైనప్పుడల్లా ఏదో మిషతో నా గదిలోకి వచ్చేది. తడి ముద్దుల తహతహలు, కొంగుచాటు పనులు, తలుపుచాటు తడబాట్లు, అర్థాకలి, అగచాట్లు, అందీ అందని ఆనందం, ఆశ చావని ఆరాటం. అవకాశం ఎదురుచూస్తూ ఒకరోజు–

''సరితా! ఆయనెలాగూ ఊళ్లో లేరుగా. ఈరోజు పౌర్ణమి. రాత్రికి అలా షికారుకు పోదాం రారాదూ''




రాత్రి పదిగంటలయింది. ఊరికి దూరంగా పొలిమేరల కావల కొండ చరియల మధ్య చంద్రుని వెన్నెల నిష్ప్రయోజనమైపోతున్న ఏకాంత ప్రదేశంలో పచ్చిక పాన్పుపై విచ్చిన గులాబీలా సరిత వెల్లకిలా పడుకుని ఉంది. అందుకే అన్నారు కాబోలు 'కామా పురాణాం నభయం నలజ్జా' అని.

''ఏవండీ! పున్నమి చంద్రుడు ఎంత బాగున్నాడో కదా''

''అవును. నెలవంక చాలా అందంగా వుంది''

''ఏయ్ మొద్దు. బుర్ర ఎక్కడ వుంది? పౌర్ణమిరోజు నెలవంక ఏమిటి?'' చెవి మెలిపెడుతూ అంది.

''అక్కడ కాదు ఇక్కడ'' బ్లౌజ్‌లో బంధించిన గుహలోంచి అర్ధచంద్రాకారంలో బయటపడుతున్న అందాన్ని సున్నితంగా స్పృశిస్తూ అన్నాను.

''ఓహో! అదా! అయినా తప్పుకాదూ?''

''తప్పే! పున్నమిరోజు పూర్ణచంద్రుడ్ని వదిలి అర్ధచంద్రునితో సరిపెట్టుకోవడం తప్పేగా'' అంటూ హుక్స్ మొత్తం తొలగించగానే పూర్ణకుంభాల్లాంటి పుత్తడి పొంగుల వయసు మిలమిలలకు వెలవెలబోతూ చంద్రుడు మబ్బు తెరలు కప్పుకున్నాడు.

పట్టు కోల్పోయిన పాతివ్రత్యం పరతమ భేదం మరచిపోయింది. మరిగిపోతున్న బ్రహ్మచర్యం మంచిచెడులను మట్టుబెట్టింది. ఇద్దరిదీ ఒకే లోకం, ఒకే తమకం. తనివితీరా పెనవేసుకుని ఆమె అంగాంగ సౌందర్య రహస్యాలను పెన్నిధి దొరికిన పేదవలె కొల్లగొడుతూ వుంటే తనకు తానుగా యవ్వన సంపదను పంచి ఇచ్చింది సరిత.

ఆ కాస్త మరుగుకోసమే కాచుకున్నట్లు కమ్ముకున్న చిరుచీకట్లలో చిక్కువిడిన చీర కుచ్చిళ్లు, బిరుసెక్కిన కండరాలు సృష్టి కార్యానికి శ్రీకారం చుట్టాయి. పట్టు కోల్పోయిన పాతివ్రత్యం పరతమ భేదం మరచిపోయింది. మరిగిపోతున్న బ్రహ్మచర్యం మంచిచెడులను మట్టుబెట్టింది. ఇద్దరిదీ ఒకే లోకం, ఒకే తమకం. తనివితీరా పెనవేసుకుని ఆమె అంగాంగ సౌందర్య రహస్యాలను పెన్నిధి దొరికిన పేదవలె కొల్లగొడుతూ వుంటే తనకు తానుగా యవ్వన సంపదను పంచి ఇచ్చింది సరిత. పొంగి పులకింతలైన ఆమె పరువపు హంగులు నా బాహువుల్లో నఖశిఖ పర్యంతం నలిగిపోతుంటే నరనరాల్లో ఉరికిన ఉద్రేకం కోడెత్రాచులా లేచి ఆమె అంతర రహస్య మదన సౌధంలో కాటువేసింది.

అవును. అది సమాజపు కట్టుబాట్లను కాలపురుషుడు కటువుగా కాటువేసిన రాత్రి.

దూరంగా గోదావరి సముద్రుని సమాగమం కోసం పవిత్రంగా ప్రవహిస్తోంది. తరతరాలుగా ప్రవహిస్తూనే వుంటుంది ప్రశాంతంగా. సహనం మూర్తీభవించిన స్త్రీ మూర్తిలా. కానీ ఆ నదీ గర్భంలో గూడుకట్టుకున్న ఆక్రోశం అప్పుడప్పుడు గట్టుదాటి ఉప్పెనలా ఉరుకుతోంది ఎందుకనో.

మగత వీడని సరిత కళ్లు మగతనం చల్లిన మత్తులో మత్తుగా మూతలు పడుతుంటే ముగ్ధ మనోహరమైన ఆమె ముఖం పైకి వాలి ఒక్కసారి మరొక్కసారి మళ్లీ మళ్లీ కొసరి కొసరి ఒకటి కాదు రెండు కాదు మూడునాలుగు నెలల పాటు తన శృంగార సుఖ స్రవంతిలో నన్ను తేలియాడించిన ఆ రసాధి దేవత ఒకనాడు–

**A జోక్స్**

**కిటికి**

''ఇదిగో సుబ్బారావూ మీ భార్యాభర్తలిద్దరూ రాత్రిళ్ళు పడుకునే ముందు కిటికీ మూసుకోండయ్యా బాబూ! రాత్రి చూడలేక చచ్చాము.''

''భలేవారే సార్. రాత్రి నేనసలు ఊళ్ళోనే లేనండీ?''

–చందూవంశీ (నంద్యాల)

**అలవాటు**

శోభనం గదిలోకి అడుగుపెట్టగానే తన భార్య అన్నీ విప్పేస్తుంటే ఆశ్చర్యంగా చూస్తూ అడిగాడు.

''నీ బట్టలు నేను విప్పాలికదా! నువ్వే విప్పేసుకుంటున్నావు?''

''ఇది నాకు అలవాటే'' అంటూ నాలిక్కరుచుకుంది ఆ భార్యామణి.

–విక్కీ (కరీంనగర్)

★★★

''విధి రాయని మన దాంపత్యం ఇంతవరకే ప్రాప్తం. ప్లీజ్ నన్ను మర చిపో'' అంటూ సున్నితంగా నా జీవితం నుండి తప్పుకుంది.

ఆ నయవంచకి చేసిన గాయం నుండి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న నేను హఠాత్తుగా రెండు సంవత్సరాల తరువాత ఆమె రాసిన ఉత్తరం అసహ్యం, కోపం, ఉత్కంఠ కలుగుతుంటే నెమ్మదిగా కవరు చించాను.




''ఏయ్ మొద్దూ, బాగున్నావా? బుద్ధిగా పెళ్లి చేసుకుని కాపురం చేసు కుంటున్నావటగా. గుడ్ హజ్బెండ్ అని మీ శ్రీమతే సర్టిఫికెట్ ఇచ్చిందిలే. అదే నాక్కావాల్సింది. నేనామెతో మాట్లాడాను. కానీ ఈ సరిత గురించి ఆమెకేం తెలియదు. కంగారుపడకు. ఏంటి ఆలోచిస్తు న్నావు? ఈ విషయాలన్నీ ఆనాడే చెప్పి వుంటే నీకర్థం అయ్యేదికాదు. ఇప్పుడైనా అర్థం చేసుకుంటావని రాస్తున్నాను. మావారి వలన గర్భవతినయ్యే అదృష్టం లేదని మా పెళ్లయిన సంవత్సరానికే తెలిసింది. ఆయన చదువుకున్న సంస్కారి కనుక మూర్ఖంగా ప్రవర్తించలేదు. ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్ చేయించుకోమని ఆయనే అన్నారు. కానీ నాది ఆడమనసు. ముక్కూ మొహం తెలియని దాత వీర్యంతో ఇంజెక్షన్ ద్వారా...ప్చ్ నువ్వు ఆడదానివైతే ఆ బాధ అర్థమయ్యేది.

స్త్రీ కోరుకునేది ఒక్కటే తాళి కట్టినా కట్టకపోయినా మనసా వాచా కర్మణా తనను అభిమానించే పురుషుడితో ప్రకృతి సహజమైన కార్యాన్ని పంచుకుని ఆ తీపి జ్ఞాపకాల ప్రతిరూపాన్ని మాతృగర్వంతో గర్భస్థం చేసుకోవాలి. ఆ బిడ్డే అమ్మా అని పిలిచినంత కాలం స్త్రీ తన స్త్రీత్వాన్ని పండించుకున్న అరుదైన జీవిత ఘట్టాన్ని నెమరువేసుకుని గర్వించగలదు. స్త్రీ పురుష సంబంధంలోని అత్యంత మధుర మైన సన్నివేశాన్ని డాక్టర్ల ప్రయోగశాల పరికరంగా భరించడం నావల్లకాదు. తండ్రి ఎవరో తెలియని మాతృత్వం స్త్రీకి జీవితకాలం శాపం. అందుకే ఆడది అడిగి పుచ్చుకోలేని దానం నీనుండి గ్రహించాను. ఇప్పుడు మన పాపకు రెండేళ్లు.

నేను నయవంచకి కావచ్చు. కానీ సగటు ఆడదాన్ని. నా సమస్యను సమాజం పరిహసిస్తుంది. కానీ పరిష్కరించదు. అది శాపమో, పాపమో తెలియదు. నేనే పరి ష్కరించుకున్నాను. నీ బాధ నాకు తెలుసు. కానీ నీ ఆరాధ్య దేవతను సమాజం పతిత అనే రోజు వస్తే మనమిద్దరం భరించలేం. అందుకే నీనుండి గౌరవంగా తప్పుకొన్నాను. నన్ను క్షమిస్తావు కదూ. మన ప్రేమ నశించిపోలేదు. కొత్త జీవం పోసుకుంది. అర్థం చేసుకో. నన్ను వెదకడానికి ప్రయత్నించకు. ప్లీజ్.

-సరిత''

కవరుతోపాటు పంపిన ఫోటోలో పాప అందంగా, అమాయకంగా నవ్వుతోంది నా కన్నీళ్లు అర్థంకాక.

★

